(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

## *1965*

## ఆగస్ట్

1. అబిడ్స్ కు వెళ్లి హిస్టరీటుడే పాత సంచికలు తెచ్చాను. మక్సముల్లర్స్ భవన్ లో మహేంద్ర చిత్రం సందర్శించాను.

3. ..... జయశ్రీ బుక్ సెల్లర్స్ నుండి వైల్డ్ స్టగ్మ తెచ్చాను.

4. బుక్ లవర్స్ కు వెళ్లాను. షెల్లీ ని ఒక డిటెక్టివ్ నవల లవ్ ఇన్ అమెస్టర్ డాం కొన్నాను.

5. ... విశ్వనాథ పై వ్యాసం పంపాను.

6. షెల్లీ ని డిటెక్టివ్ నవలను చదివాను.

7. .. ఆర్వెల్ వ్యాసాలు ,హౌ టు టేక్ ఆ ఛాన్స్ కొన్నాను.

11. సాయంత్రం 7 గంటలకు సుబ్బులుతో మృచ్ఛకటికం చూడటానికి టాక్సీ లో రవీంద్ర భారతికి.

13. కవర్ డిసైన్స్ కు సమాచార సేకరణ.

14. షెల్లీ ని చదివాను. యువ కోసం 'కొత్తవంతెన –పాతనీరు' కథను పూర్తి చేసాను. వి.పి మీనన్ రాసిన ఇంటిగ్రేషన్ అఫ్ ఇండియన్ స్టేట్స్ ,... కొని తెచ్చాను.

15. ..... ఆర్. డి. సంపుటం చదివాను.

17. యువ గోపాలరావు కు కథ ఇచ్చాను.

19. బుక్ హౌస్ కి వెళ్లి ఇంగ్లీష్ రీడర్స్ డిక్షనరీ తెచ్చాను.

24. జయశ్రీ కోసం నాకు జబ్బు చేసింది కవిత ప్రారంభించాను.

28. చాంబర్స్ పాకెట్ డిక్షనరీ 5\40 కి కొన్నాను . చదివాను.

30. చాంబర్స్ డిక్షనరీ కి అట్ట వేసాను.

## సెప్టెంబర్

1. డొర్తి వర్డ్స్వర్త్ ఎంపిక చేసిన రచనల మాక్ మిలన్ సంపుటాలు మాక్ మిలన్ నుండి కొన్నాను. రూ 5\40.

2. కె ఎల్ పంజాబీ సంపాదకత్వం లో వచ్చిన సివిల్ సర్వెంట్ ఇన్ ఇండియా కొన్నాను. రూ 12\50. ఇఎల్ బి ఎస్ పదిహేను పద్యాలు –మంచి ఎడిషన్ –రూ 3\40.

పుస్తకాలు చదివాను.

3. జమ్మూ కాశ్మీర్లలో పాకిస్థాన్ దాడులు .. స్టేషన్ డైరెక్టర్ మరిన్ని దేశభక్తి గీతాలు వెయ్యమని అడిగాడు. వాట్ ఈస్ రాంగ్ విత్ మోడరన్ డ్రామా –వ్యాసం ప్రారంభించాను.

5. సమైక్యత మీద మీనన్ పుస్తకం ,ప్రీస్ట్ లే వ్యాసాలు చదివాను.

6. బుక్ లవర్స్ కి వెళ్ళాను. చదివాను. డ్రామా పై వ్యాసం మరికొంత రాసాను.

12. ... మీనన్ పుస్తకం చదివాను.

17. ... 'థాట్స్ ఇన్ వైల్డర్ నెస్' చదువుతూ ..

27. పాకిస్థాన్ దాడులు కొనసాగుతున్నాయి. భారత రాయబార కార్యాలయాన్ని పాడు చేసేట్లున్నారు ..

30. సాయంత్రం 5. 30 వాలీబాల్ మాచ్ ఆడాను. సెక్షన్ గెలిచింది. జ్యోతిష్యం పై ఒక పుస్తకం , 'లైఫ్ అఫ్ ఎ బెంగాల్ సివిలియన్' చదివాను.

# అక్టోబర్

18. 9. 30 నుండి 10.30 ఆత్మవంచన –విన్నాను . పద్మప్రసాద్ –రాణి ,శారద ఎస్ –వాణి ,విట్టల్ – రాజా,పోతుకూచి –గోపాలం ,రఘుమాబాయి – తల్లి .

19. నాటకం 'బి' గ్రేడ్ . కానీ ఎస్ డి పదినిమిషాలు ఆలస్యంగా వచ్చి అడిగే వరకు ఎవరి నుండి ఏ వ్యాఖ్యలు లేవు. నా వ్యాఖ్యలు 1. గోపాలం ,తల్లి పాత్రలకు వాళ్ళు సరిపోలేదు. 2. రాణి కి భర్త కు మధ్య దృశ్యం లేక పోవటం లోపం. దానిని నేను చేర్చాలి. 3. సరిగా వికసించని సంభాషణలు. స్టేషన్ డైరెక్టర్ చివరి దృశ్యంలో వాణి తగినంతగా రాణించలేక పోయింది అని వ్యాఖ్యానించాడు.

20. ప్రచార ప్రకటన (పబ్లిసిటీ నోట్స్ ) రాసాను.

27. జయశ్రీ పత్రిక కోసం 'వీరేశలింగం ఏమిచెయ్యాలి' కథ ప్రారంభించాను.

28. కథ 5 పేజీలు రాసాను.

30. కథ 4 పేజీలు రాసాను.

31. కథ 5 పేజీలు రాసాను. బుక్ లింక్స్ లో రస్సెల్ పుస్తకాలు అన్నీ చూసాను. తెచ్చాను. కథ పూర్తి చేసాను.

# నవంబర్

4. 'వీరేశలింగం ఏం చేయాలి' కథ పూర్తి చేసాను. జయశ్రీ కి పంపాను.

5. ..... బుక్ లింక్స్ కు వెళ్లి డి ఎస్ శర్మ స్వీయ చరిత్ర కొనుక్కొచ్చాను. రూ 6\– 'మోదరన్ అడ్వెంచర్స్' ఇఎల్ బి ఎస్ – కూడా.

7. రస్సెల్ ను చదివాను.

8. మైసూర్ లో జరగనున్న ఇంపాక్ట్ అఫ్ వెస్ట్ ఆన్ ట్రడిషినల్ వాల్యూస్ సెమినార్ కు పేపర్ ప్రారంభించాను. 10 పేజీలు రాసాను.

9. మైసూర్ సెమినార్ పేపర్ మరో 10 పేజీలు.10 గంటలకు పి.బి.జి వచ్చాడు.రాత్రి 10. 30 కి వ్యాసం పూర్తయింది. 30 పేజీలు.

10. వ్యాసం టైపు కి ఇచ్చాను.

11. పేపర్ సరిచేసి రిజిస్టర్ పోస్టులో పంపాను.

16. ఇ లీవ్ ఈ రోజు నుండి ప్రారంభం.

18. ఉదయం 5.40 కి మైసూర్ చేరాము.యూనివర్సిటీ గెస్ట్ హౌస్ కి వెళ్ళాం. నాకూ పద్మరాజుకు డబుల్ రూమ్ ఇచ్చారు. సాయంత్రం 4 గంటలకు యూనివర్సిటీ ... హ్యూమానిటీస్ బ్లాక్ .. వైస్ చాన్సలర్ శ్రీమాలి ప్రారంభోత్సవం చేసారు. నా పేపర్ సాయంత్రం 6.30 నుండి 7 వరకు . బాగా అభినందించ బడింది.

22. సెమినార్ చివరి రోజు .

24. ... ఉదయం 9.20 కి చేరాం .

25 ... అందరం ప్లాజా కు వెళ్లి –బెకెట్ చూసాం. మంచి సినిమా. పీటర్ ఒ టూలే ,రిచర్డ్ బర్టన్ బాగా నటించారు.

# డిసెంబర్

1.సాయంత్రం 5 కు బుక్ లవర్స్ కు వెళ్లి స్టీఫెన్ స్పెలండర్ రాసిన స్ట్రగుల్ ఆఫ్ ది మోడరన్ కొన్నాను. రూ 18/–ఆంజనేయులు షేక్స్ పియర్ వ్యాసం నుండి కాపీ చేయటం ప్రారంభించాడు.

2. షేక్స్ పియర్ క్రిటిసిజం పై పని చేయటానికి నిర్ణయించుకున్నాను. ఆంజనేయులు 20 పేజీలు కాపీ చేసాడు.

4.షేక్స్ పియర్ 3 పేజీలు రాసాను.

5. షేక్స్ పియర్ ... 10 పేజీలు ..

6. ... కేరళ నుండి 25 రూ చెక్ తో సహా ఉత్తరం. ప్రత్యేక సంచికకు కథ కు ఆంగ్లానువాదం పంపమని ... ఆల్ ఇండియా రైటర్స్ కాన్ఫరెన్స్ నుండి ఉత్తరం .సి . నరసింహయ్య ఉత్తరం అనువాద ప్రతిపాదనలతో ...

7. స్పెండ్లర్ పుస్తకం చదివాను. షేక్స్ పియర్ 5 పేజీలు .

8. మలయాళం పత్రికకు రెండు కథలు పంపాను. 5 పేజీలు షేక్స్ పియర్ మీద.

15. 2 పేజీలు షేక్స్ పియర్ మీద. పద్మరాజు సిఫారసు చేసిన ఇంగ్లీష్ కథకు మలయాళం పత్రిక నుండి మానియార్డర్. నేను పాతది ప్రధమ ప్రాధాన్యం తో పంపాను. ఒకటి తన ఇష్టం మేరకు ప్రచురించాడు.

16. సోమర్ సెట్ మాఘం ఈ రోజు ఉదయం మరణించాడు.

18. శంభు ప్రసాద్ నుండి మాఘం మీద వ్యాసం కోరుతూ టెలిగ్రామ్ వ్యాసం ప్రారంభించాను.

19. మాఘం వ్యాసం 10 పేజీలు రాసాను. సాయంత్రం మరో అయిదు పేజీలు.

21. ... మాఘం పై వ్యాసం .. ఆఫీసులో 10 పేజీలు .

23. ... మాఘం పై వ్యాసం పూర్తయింది. 77 పేజీలు. వ్యాసం సరిచేసి రాయటం ప్రారంభించాను.

28. ఇంటి దగ్గరే. మల్లాది రామకృష్ణ శాస్త్రి పై వ్యాసం ప్రారంభించాను. 3 పేజీలు రాసాను.

29. మల్లాదిపై వ్యాసం మరో రెండు పేజీలు.

31. మల్లాది రామకృష్ణ శాస్త్రి పై వ్యాసం పూర్తయింది.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments